ప్రజాశక్తి

శనివారం 7 జనవరి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

పందేలపై కొరడా

- పలుచోట్ల బరులను ధ్వంసం చేసిన పోలీసులు
- ఐదుగురు పందెం రాయుళ్ల అరెస్టు
- స్థలాలు, తోటలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో



తిరువూరులో

ప్రజాశక్తి - విజయవాడ రూరల్, తిరువూరు, జగ్గయ్యపేట, మచిలీపట్నం రూరల్ : సంక్రాంతి కోడి పందేల నిర్వహణపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న, తిరువూరు, జగ్గయ్యపేటల్లో కోడి పందేల కోసం ఏర్పాటు చేసిన బరులను శుక్రవారం ధ్వంసం చేశారు. 'బరులకు రె..ఢీ' అన్న శీర్షికన శుక్రవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనంపై పోలీసులు స్పందించారు. నున్నలో పందేల నిర్వహణకు అధికార వైసిపి నేతలు పరిశీలించిన రెండు మామిడి తోటలను ఎన్‌టిఆర్ పోలీస్ కమిషనరేట్ నార్త్‌జోన్ ఎసిపి రవికిరణ్ శుక్రవారం పరిశీలించారు. నున్న రూరల్ సిఐ కె శ్రీనివాసరావు, ఎస్‌ఐతో కలిసి నున్న వికాస్ కాలేజీ రోడ్డులోని ప్రతిపాదిత తోటలను ఆయన పరిశీలించి కోడి పందేల నిర్వహణకు తోటలను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దని హెచ్చరించారు. తిరువూరు మామిడి తోటల్లో కోడి పందేలకు సిద్ధం చేసిన బరులను శుక్రవారం పోలీసులు ధ్వంసం చేశారు. విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరానా టాటా ఆదేశాల మేరకు మైలవరం ఎసిపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో తిరువూరు సిఐ భీమరాజు, ఎస్‌ఐలు దుర్గాప్రసాద్, పద్మారావు తమ సిబ్బందితో కలిసి పొక్లయినర్లు, బుల్డోజర్ల సాయంతో బరులను ధ్వంసం చేసి వీటిని ఏర్పాటు చేసిన వారిని హెచ్చరించారు. జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామ శివారు మామిడి తోటలో కోడి పందేల నిర్వహణకు సిద్ధం చేస్తున్న బరులను శుక్రవారం ధ్వంసం చేశారు. నందిగామ ఎసిపి జి నాగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ ఎ.నాగమురళి ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్‌ఐ సిహెచ్ చిన్నబాబు తమ సిబ్బందితో బరులను ధ్వంసం చేసి పందేల నిర్వాహకులకు హెచ్చరించారు. పందేల నిర్వహణకు ఎలాంటి అనుమతి లేదని పోలీసు అధికారులు స్పష్టంచేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందేల నిర్వాహకులు, కత్తులు కట్టేవారిపై బైండోవర్ కేసులు పెడతామన్నారు. పోలీసుల అనుమతి లేకుండా తోటల యజమానులు కూడా పందేలకు తోటలను ఇవ్వొద్దన్నారు. కోడిపందేలు వేయటానికి తోటగానీ, స్థలం గానీ ఇస్తే సంబంధిత యజమానులపై కేసు నమోదుచేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్న ఐదుగురిని శుక్రవారం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ:1650 నగదు, పందెం కోడిని స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలు, పేకాట వంటి జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని రూరల్ ఎస్‌ఐ చాణక్య హెచ్చరించారు.

ప్రజాశక్తి ఎఫెక్ట్



నున్నలో పరిశీలిస్తున్న నార్త్‌జోన్ ఎసిపి రవికిరణ్, సిఐ కె శ్రీనివాసరావు



మచిలీపట్నం మండలం బుద్దాలపాలెంలో అరెస్టయిన పందెం రాయుళ్లు (కూర్చున్నవారు)



జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మల్లాది విష్ణువర్ధన్

యువతకు క్రీడా స్ఫూర్తి అవసరం

ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ప్రారంభోత్సవంలో ఎంఎల్ఎ విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించేలా ప్రతిభ కనపరచాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ అన్నారు. నగరంలోని పాలిటెక్నికల్ కళాశాలలో శుక్రవారం నుండి ఈనెల 8వ తేదీ వరకు జరిగే ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2023కు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకం, స్పోర్ట్స్ పతాకాలను ఆవిష్కరించారు. శాంతి కపోతాలను గాలిలోకి విడిచి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2023 ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మల్లాది మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన క్రీడాకారులలో ఎక్కువ మంది కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన వారు ఉండడం గర్వకారణమన్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ క్రీడాకారులు కీర్తిశేషులు దండమూడి రాజగోపాలరావు, కామనేని ఈశ్వరరావులను స్ఫూర్తిగా తీసుకుని అనేకమంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి వివిధ క్రీడాల్లో రాణించారన్నారు. నగరానికి చెందిన కోనేరు హంపి, యంఆర్ లలిత్‌బాబు, వెన్నం జ్యోతిసురేఖలను ఆదర్శంగా తీసుకుని క్రీడాల్లో రాణించాలన్నారు. పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి మాట్లాడుతూ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలోని 23 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నికల్ కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2023కు హాజరయ్యారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెనుపాటి ఉషరాణి, పాలిటెక్నికల్ కళాశాల అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకేతర, సిబ్బంది, క్రీడా శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : విజయవాడలోని ఎంబివికెలో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం 2023 క్యాలండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గంటా శ్రీరామ్, కిలారి పెద్దబ్బాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎపి గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జి ప్రకాష్‌యాదవ్, కడప జిల్లా చైర్మన్ అన్నం నాగమల్లేశ్వరయ్య, గుంటూరు జిల్లా చైర్మన్ బూడిద సైదులు, పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్ ఎంవి కృష్ణారావు, డివివి సత్యనారాయణ మూర్తి, మన్యాల కృష్ణ (విజయనగరం) పాల్గొని కేలండర్‌ను ఆవిష్కరించారు. ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర నాయకులు తోట తిరుపతిరావు, పివి ఆంజనేయులు, గోవిందు, జి రామకృష్ణ, సాంబమూర్తి పాల్గొన్నారు. గొర్రెలు,మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ యాదవ్ హామీ ఇచ్చారు.

అకాల వర్షం...అన్నదాతకు కష్టం

- తడిసిన ధాన్యం బస్తాలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల విధానాలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. సంచులు దొరక్క కొందరు రైతులు, కాటా వేసిన సంచులను రవాణా చేసేందుకు వాహనాలు అందుబాటులోకి రాక మరికొందరు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు కల్లాల్లో రాసులుగానూ, రోడ్లపై కాటా వేసి బస్తాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోయింది. దీంతో నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బందరు, పెడన, గూడూరు, చల్లపల్లి, ఘంటసాల తదితర మండలాల్లో గురువారం తెల్లవారు జామున కురిసిన వర్షం రైతులను బెంబేలెత్తించింది. కల్లాల్లో నిల్వ ఉన్న ధాన్యపు రాసులను, బస్తాల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని తడవకుండా సంరక్షించుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు.

బందరు మండలం రుద్రవరం శివారు కృష్ణారావుపేటకు చెందిన యడ్లపల్లి శ్రీనివాసరావుకు చెందిన నాలుగు ఎకరాల్లోని ధాన్యం ఎనిమిది రోజుల క్రితం కాటా వేశారు. 46 కిలోల చొప్పున ఉన్న 260 బస్తాలను రోడ్డు పక్కకు నెట్టివేసి టార్పాలిన్ పట్టాలు కప్పారు. కానీ అంతుముందే వారం రోజుల నుండి ధాన్యాన్ని మిల్లుకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనం కోసం ఆర్‌బికె చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకుండా పోయింది. గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు బస్తాల కిందకు నీరు చేరి ధాన్యం తడిచింది. ఈ గ్రామానికి చెందిన మరో రైతుకు సంచులు అందకపోవడంతో ధాన్యంపై టార్పాలిన్ పట్టాలను కప్పి ఉంచారు. అయినా దాని చుట్టూ నీరు చేరింది. 10 మంది రైతులకు సంబంధించి 25 ఎకరాల్లోని ధాన్యం ఇలాగే నిల్వ ఉండిపోయింది. కృష్ణారావుపేట, జీలగలగండి, మాజేరు గ్రామాల్లో 216 జాతీయ రహదారి పొడుగునా ధాన్యం రాసులుగానూ, సంచుల్లోనూ నిల్వ ఉండిపోయింది. ఇది ఈఒక్క గ్రామం సమస్యమాత్రమే కాదు. జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాలకుపైగా నూర్చిన ధాన్యం కల్లాల్లోనో, సంచుల్లోనో నిల్వ ఉంచిన రైతులందరినీ వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు ఆందోళనకు గురి చేశాయి.



తడిసిన ధాన్యం బస్తాలు



ధాన్యం రాసిపై కప్పిన టార్బాలిన్‌పై నిల్వ ఉన్న నీరు

వాహనాల కోసం ఎదురు చూపులు

నూర్చిన ధాన్యాన్ని మిల్లుకు తరలించడానికి వారం రోజుల వరకు ఎదురు చూడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఆర్‌బికెల్లో రైతులకు అవసరమైన సంచులు అందుబాటులో లేకపోవడం ఒక సమస్యగా ఉంది. అవి అందిన తర్వాత వాటిని ధాన్యంతో నింపిన నాలుగు రోజుల వరకు మిల్లుకు చేరడంలేదు. ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసిన ఏజెన్సీలకు చెందిన వాహనాలు రైతులకు అందుబాటులోకి రావడం లేదు.

డప్పు కళాకారులకు గజ్జలు, డ్రస్సులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కెవిపిఎస్, ఏపీడీకేఎస్ ఆందోళన ఫలితంగా 2 సంవత్సరాల క్రితం డప్పు కళాకారులకు పంపిణీ చేయాల్సిన డప్పులు, గజ్జలు, డ్రస్సులు జగ్గయ్యపేట మండల జిల్లా పరిషత్ కార్యాలయం చిల్లకల్లులో శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఎండిఓ కార్యాలయం అధికారులు సమన్వయంతో డప్పులు, గజ్జలు, డ్రస్సులు పంపిణీ చేయడం జరిగిందని కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి నటరాజ్ అన్నారు. కళాకారులకు డబ్బులు గజ్జలు డ్రెస్సులు పంపిణీ సందర్భంగా బలుసుపాడు గ్రామ సర్పంచి యడ్లపల్లి సూరిబాబు మరియు కెవిపిఎస్ జగ్గయ్యపేట మండల కేవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఆదిమళ్ళ అబ్రహం, పెద పొంగు సిల్వరాజ్ (లక్ష్మీనారాయణ) బాధ్యులుగా బలుసుపాడు గ్రామ డప్పు కళాకారులకు డప్పులు, గజ్జలు, డ్రస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి నటరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డప్పులు, గజ్జెలు, డ్రస్సులు డప్పుకళకారులకు ఇవ్వాలన్నారు. డప్పు కళాకారులకు ప్రస్తుత ఇస్తున్న 3 వేల రూపాయల పెన్షన్ ను 5 వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని, ప్రమాద భీమ 5లక్షలు ఇవ్వాలనీ, ప్రోగ్రామ్స్ వెళ్ళె ప్రయాణాలలో రైలు, బస్సులలో టికెట్ రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమనబోయిన ఆదాము, కె శ్యామ్ సోన్, ఏ వెంకయ్య, పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు తదితర డప్పు కళాకారులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



డప్పు కళాకారులతో నటరాజ్



స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో యుటిఎఫ్ రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకోవాలని స్టడీ మెటీరియల్ ద్వారా పదవ తరగతి ఉత్తీర్ణులు కావాలని పర్సంటేజ్ పెంచుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, లక్ష్యాలు చేరే దాకా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, యూటీఎఫ్ నాయకులు మల్లాది తిరుపతిరావు పాల్గొన్నారు.

8న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మైలవరం : రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మైలవరం సెక్రటరీ నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. విజయవాడ భవాని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మణిపాల్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు ఈ శిబిరంలో పాల్గొంటారన్నారు. ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడే ఈ శిబిరంలో గుండె,ముక్కు, చెవి,గొంతు, మూత్రపిండాలు, చర్మవ్యాధులు,గర్భిణీ స్త్రీలు సాధారణ వ్యాధులు క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. అవసరమైన వారికి ఈసీజీ,ఈసిహెచ్ఓ పరీక్షలు చేస్తానన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-వీరులపాడు : మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ పెన్షన్ వారోత్సవాల కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ లను అందజేశారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా మంజూరైన 273 పెన్షన్లను లబ్ధిదారులకు శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఆకుల శ్రీకాంత్ బాజీ పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల జుజ్జూరు రోడ్డు, 7 వ వార్డులో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. పాత సినిమా హాలు సెంటర్లో రోడ్డు పక్కన షెడ్లు వేసి కూరగాయలు అమ్ముకుంటున్న మహిళలను కలుసుకొని, పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. ఎంపిపి షేక్ బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, వైసిపి నాయకులు కాలవ వాసుదేవరావు, పెదబాబు, నంబూరి పెదబాబు, వేల్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిఒ నెంబర్ 1 రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామబార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 1 రద్దు చేయాలని నందిగామ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాత్రి సత్యనారాయణ, మన్నెం నారాయణరావు, బొందలపాటి రామకష్ణ ,జి శ్రావణ్ కుమార్ ఎస్.కె కరిముల్లా ,జి వెంకటరత్నం ,కె. శ్రీనివాసరావు బి భాస్కర్ రావు, కె. దివ్య అప్పాజీ ,కె. రాధాకష్ణ పి

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్



ధాన్యం పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నందిగామ : రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నంది గామ మండలంలోని కొండూరు, మాగల్లు గ్రామాలలో ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమాలు సైదులు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటించిందని, ఆచరణలో మాత్రం రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్‌బికే నిర్ధారించిన తేమ శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి, కావాలసినన్ని గోనె సంచులు రైతులకు అందజేయాలన్నారు. కాటా వేసిన వెంటనే రవాణా చేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం తోలిన ఏడు రోజులలో రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. ధాన్యం కాటా రవాణా ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలన్నారు. కౌలు కార్డుతో సంబంధం లేకుండా కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సీతయ్య, వీరయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులకు రూ.15 వేల గౌరవ వేతనం ఇవ్వాలి

- ఏపీ సర్పంచ్‌ల సంఘం కోశాధికారి వరి శ్రీదేవి

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రాష్ట్రంలోని సర్పంచ్‌లందరికీ నెలకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం కోశాధికారి వరి శ్రీదేవి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మైనర్ గ్రామ పంచాయతీలు, గిరిజన గ్రామ పంచాయతీల విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఆమె తెలిపారు. నూతనంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల విజయవాడలో జరిగింది. ఆ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీ దేవి రాష్ట్ర కమిటీ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విజయవాడ రూరల్ జెడ్‌పిటిసి సభ్యుడు కె.సువర్ణరాజు, శ్రీ వెంకమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ బోయిన భాను ప్రదీప్, రామవరప్పాడు ఉప సర్పంచ్ వి.పుణ్యవతి, పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు వరి శ్రీదేవిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. రామవరప్పాడులోని తన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఏపీ సర్పంచ్‌ల సంఘం కోశాధికారి శ్రీదేవి మాట్లాడుతూ సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలకు సంబంధించి రాష్ట్ర కమిటీ పలు తీర్మానాలు చేసిందని ఆమె తెలిపారు. రామవరప్పాడు మాజీ సర్పంచ్ వి.శివ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి ఘంటా రామమోహనరావు పాల్గొన్నారు.

ఆటల పోటీల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు : సంక్రాంతి పండుగను పురస్కరించు కుని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ ఐ), భారత విద్యార్థి ఫెడరే షన్ (ఎస్ఎఫ్ ఐ), జనవిజ్ఞానవే దిక (జెవివి), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), ప్రజానాట్య మండలి (పిఎన్ ఎం), సిఐటియు, సుందరయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యం లో తిరువూరు మండల స్థాయిలో నిర్వహించనున్న ఆటల పోటీల కరపత్రాలను గురువారం స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయం షటిల్ కోర్టు వద్ద ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాల యం రోడ్డులో గల కన్యకా పర మేశ్వరి గుడి స్థలంలో ఈనెల 10, 11వ తేదీన షటిల్ డబల్స్ టోర్నమెంట్, 12వ తేదీ న డాన్స్, పాటల పోటీలు నిర్వహిస్తు న్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలి పారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వర రావు, జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధ రరావు, జెవివి చెకుముకి కన్వీనర్ ఎమ్.హరికష్ణ, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, షటిల్ ప్లేయర్స్ సిహెచ్. వెంకటరెడ్డి, డి.లక్ష్మీనారాయణ, సిహెచ్.రామకష్ణ, ఎస్.కష్ణ ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పైప్‌లైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలం ముచ్చునపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే పైప్ లైన్ పనులకు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ దేవళ్ల జమలయ్య, సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిరెడ్డి జమాలా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గద్దల మారయ్య పాల్గొన్నారు.

సిఎంను కలిసి ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-నందిగామ

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇటీవల జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకంలో భాగంగా ఎస్.సి సెల్ విభాగానికి అధ్యక్షుడిగా తనను నియమించినందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ను అభినందించి, పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పనిచేయాలని కోరారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా ఆటలు పోటీలు నిర్వహించడం అభినందయకమని ఐద్వా నాయకులు సోమోజు నాగమణి అన్నారు. మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయి ఆటలు పోటీలలో భాగంగా క్రికెట్ పోటీలను ఐద్వా నాయకులు సోమోజు నాగమణి, దంతాల రాజేశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ నాయకులు సోమోజు రామనాధం ఆవిష్కరించారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి గ్రామస్థాయి ఆటల పోటీలు నిర్వహించటం వలన యువత ఐక్యంగా ఉండుటకు దోహదపడతాయని, నేటి యువత కోడిపందాలు, జూదం, పేకాట వంటి వాటి వైపుకు వెళ్ళకుండా ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. నేటి నుండి 15వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆటల్లో గెలుపొందిన విజేతలకు సంక్రాంతి పండుగ రోజు బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కష్ణ, కాకనబోయినా లింగారావు, షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, బాలు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, షేక్ మీరా సాహెబ్, న్యాయవాదులు కే శ్రీనివాసరావు, జె వెంకట రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.



అవినీతికి తావులేకుండా పింఛన్ల పంపిణీ : పేర్ని

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : లంచాలకు, అవినీతికి తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిజాయతీగా నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అంద చేస్తుందని మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వైఎస్ఆర్ పింఛను కానుక కార్యక్రమానికి హాజరయ్యారు. మచిలీపట్నం రూరల్ గ్రామ పంచాయతీలకు సంబంధించి 397 నూతన పింఛన్లను లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో 30 వేల కొత్త, పాత పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి తప్పనిసరిగా పింఛను వచ్చేలా పనిచేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కష్టకాలంలోనూ సంక్షేమ కార్యక్రమాలు ఆపకుండా యథావిధిగా కొనసాగిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల పింఛన్లు నేడు 64 లక్షలకు పెంచిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జి వి సూర్యనారాయణ, పలు గ్రామాల సర్పంచులు వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు గన్నవరం మండలంలో అందరికీ పింఛన్లు మంజూరు చేసినట్లు ఎంపీపీ అనగాని రవి తెలిపారు. శుక్రవారంస్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన పింఛన్ల వారోత్సవంలో భాగంగా మండలంలో కొత్తగా మంజూరైన 350 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో 11,162 మంది లబ్ధిదారులకు నెలకు రూ . 3.83 కోట్లు పింఛన్ల నగదు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ . గౌసాని, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను పెట్టారని పమిడిముక్కల జడ్పిటిసి ఏనుగ వెంకటరమణ కుమారి అన్నారు. శుక్రవారం



పమిడిముక్కల మండలంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పమిడిముక్కల మండలంలోని కళ్యాణ మండపంలో నూతనంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్, సొంటి వెంకటేశ్వరావు, మారపాక మహేశ్వరావు, పాతూరి చంద్రపాల్, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, కంభం రాంబాబు, కష్ణాపురం గ్రామ కార్యదర్శి పావని, పమిడిముక్కల ఎంపిటిసి గురింజపల్లి వంశీ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జనరేటర్ ప్రారంభిస్తున్న దృశ్యం

విజ్ఞాన కేంద్రంలో జనరేటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజ్ఞాన కేంద్రాలు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని విజ్ఞాన కేంద్రాల బాధ్యులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రానికి ఏర్పాటుచేసిన జనరేటర్‌ను ప్రారంభించారు. ఉయ్యూరు పరిసర ప్రాంత యువత, మహిళలు విజ్ఞాన కేంద్ర వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. డాక్టర్ జ్యోతి సహకారంతో ఏర్పాటుచేసిన విజ్ఞాన కేంద్రం అందరికీ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు కేశవ నాగేంద్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, ఆర్ రఘు, బి రాజేష్, కీర్తి, బాజీ బాబు, తెల్లాకులా ఎన్ గోపాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసిం కంభం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు సూరంపల్లిలో ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరాలు రెండు గ్రామ పంచాయతి ఆధ్వర్యాన జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ నెల 8 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 వరకు జరుగుతాయని సర్పంచ్ పులపాక బాబురావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... విజయవాడకు చెందిన రెండు వేర్వేరు ప్రఖ్యాత సూపర స్పెషాలిటీ హాస్పిటల్స్ చే రెండు ఉచిత మేగా వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. కంటికి సంబంధించిన సమస్యలపై అయాన్ 'డి ' సూపర్ స్పెషాలిటీచే ఎముకలు, కీళ్ళ, నరాలు, కండరాల సమస్యలపై సరనాయుడు హాస్పిటల్‌తో రెండు క్యాంపులు జరుగుతాయన్నారు. శుక్లాలు , నీటి కాసులు వంటి కంటి సమస్యలతో, పక్షవాతం, జాయింట్ పెయిన్స్ రోగులు ఈఉచిత మెగా క్యాంపులను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ సమావేశంలో బాలాజీ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల గుడివాడ మండల చిరిచింతల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోలుపోయిన వ్యవసాయ కూలి సాంబయ్య కుటుంబానికి జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో శుక్రవారం నెల సరిపడ నిత్యావసర వస్తువులు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ అధికారులు ఇప్పటి వరకు భాదితుడికి ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వకపోవడం భాదకరమన్నారు. జనసేన నాయకులు అయ్యప్ప, షేక్ మీరాషరీఫ్, చరణ్, సురేష్, జనసేన పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ట్రాఫిక్ ఏ ఎస్ఐ వి.భాగ్యవతి, మున్సిపల్ ఇంజనీర్ సూరిశెట్టి శేఖరులు అన్నారు. శుక్రవారం స్థానిక పాటిమిద గల కరణాపీఠంలోని వద్ధాశ్రమంలోని వృద్ధులకు పల్లపోతు అభియాదవ్ పుట్టినరోజు సందర్భంగా వద్ధులకు అన్నదానం, పండు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటనాగబాబు. ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : సిమెంట్ రోడ్డు కావాలని ఎస్టీ కాలనీ ప్రజల 13 ఏళ్ళ నిరీక్షణ ఎమ్మెల్యే వంశీ సహకారంతో, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి గౌసాని కృషి వల్ల ఇప్పటికీ ఫలించిందని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య అన్నారు. గన్నవరం పట్టణంలోని చింతలపేట అంగన్వాడీ కేంద్రం నుంచి ఎస్టీ కాలనీ వరకు రూ. 24 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను శుక్రవారం ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించారు. గౌసానితో పాటు తోట వెంకయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమ్మరాజు సుధీర్, కాసర్నేని రంగబాబు ఉన్నారు.



కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : స్థానిక కృష్ణా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో కోటిన్నర రూపాయలతో దాదాపు 100 కంప్యూటర్ సిస్టమ్స్ తో అధునాతన ల్యాబరేటరీని ఉపకలపతి కె.బి. చంద్రశేఖర్ ప్రారంభించారు. క్యాంపస్‌లోని ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలకు కావలసిన అన్ని సదుపాయాలను తన పదవీకాలంలో ఏర్పాటు చేయగలిగానని సంతప్తి వ్యక్తం చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రామిరెడ్డి మాట్లాడుతూ వర్సిటీలోని ప్రతి విద్యార్థి ఉజ్జ్వల భవిష్యత్ కోసంపాటుపడుతున్నట్లు చెప్పారు. ఆచార్య వైకే సుందర కష్ణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. బాబు రెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వై.మారుతి పాల్గొన్నారు.

ఘనంగా ఉపకులపతి జన్మదిన వేడుకలు

కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకలపతి ఆచార్య కే. బి. చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను అన్ని కళాశాలల విద్యార్థులు, బోధనా సిబ్బంది కలిసి కట్ చేయించి ఘనంగా నిర్వహించారు.

ఎంబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

వర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకలపతి ఆచార్య కేబి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు రేమల్లి వీర కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేదలకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సుభాష్ చంద్రబోస్, రాజా, శ్రీరామ మూర్తి, ఫణి గోపాల్ దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చండీహోమం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం చండీ హెూమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. పుష్య మాస పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన చండీ హెూమ కార్యక్రమానికి గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు గోర్ల శ్రీనివాసరావు పాల్గొనట్లు తెలిపారు.

క్రికెట్ బుకీ వేధింపులతోనే రోహిత్ ఆత్మహత్య

- కుమారుడి మృతిపై తండ్రి ఆవేదన

ప్రజాశక్తి-గన్నవరం : క్రికెట్ బుక్కి సునీల్ వేధింపుల వల్లే తన కుమారుడు ఆత్మహత్యయత్నం చేసుకుని చనిపోయాడని మృతుడి తండ్రి కోదండరాం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కన్నీటి పర్యంతమయ్యాడు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్‌జంక్షన్‌లో తన కుమారుడు రోహిత్ ఆత్మహత్య యత్నం చేసుకోగా పిన్నమనేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని చెప్పారు. రోహిత్ మృతికి ఆన్లైన్ యాప్‌లు క్రికెట్ బెట్టింగ్‌లు లోన్ యాప్‌లు అన్నారు. తనకు జరిగిన కడుపు కోత ఇంకా ఎవరకి రాకూడదన్నారు. పోలీసులు, ప్రభుత్వం స్పందించి ఈ ఆన్లైన్ యాప్‌లు నిలిపివేయాలని కోరారు. నాకు ఉన్న ఒక్క గానీ ఒక్క కొడుకు ఆన్లైన్ యాప్ లు ద్వారా బెట్టింగ్ లకు అప్పులు చేసి ఆ అప్పులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పాడు. హనుమాన్‌జంక్షన్ పరిధిలో జోజీ సునీల్ అనే క్రికెట్ బుక్కి వల్ల బాపులపాడు మండ లంలో చాలా మంది యువకులు జీవితాలు పాడైపో యాయని, అతనికి ఇంతకు ముందు 2 లక్షలు తీసుకొని కట్టెడని, ఇంకా 1 లక్షల 75 వేలు ఇవ్వాలని వేదింపులకి గురిచేశాడని తెలిపాడు. ఆన్లైన్ గేమ్స్ లో లోన్ యాప్ లకి 2 లక్షల 50 వేలు కట్టెను, ఇంకా డబ్బులు కట్టాలని వేధిస్తున్నారని, ఇవి అన్నీ మీరు కట్టలేరు డాడి అని ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించాడు. నా కొడుకు చనిపోయే ముందు ఏడుస్తూ చెప్పిన చివరి మాటలు అని కన్నీటి పర్యంతమయ్యాడు.



మాట్లాడుతున్న కోదండరాం

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-పెదపారుపూడి : రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై డిఎం శ్రీధర్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అయినా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల దగ్గర నుండి ధాన్యం ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారు, తేమ శాతం ఏ విధంగా చూస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మిల్లర్ల ఇబ్బందులు పెడుతున్నారని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇచ్చిన తేమ శాతం కాకుండా మరల మిల్లర్లు తేమశాతం చూసి ధర నిర్ధారణ చేస్తున్నారని దానివల్ల బస్తాకు 200 రూపాయలు నష్ట పోవాల్సి వస్తుందని తెలియజేశారు అలాంటి మిల్లర్లపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీదర్ హామీ ఇచ్చారు. రైతులకు సంచులు, లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. నాగభూషణం, రెవిన్యూ సిబ్బంది కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న శ్రీధర్

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల ఘంటసాల మండలం జీలగలగండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్లపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ షరీఫుద్దీన్, మార్గాని శివ కోటేశ్వరరావు మృతి చెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైఎస్ఆర్సిపి జిల్లా. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున అందించే సాయం అందేలా కషి చేస్తానని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. అనంతరం చల్లపల్లి నారాయణరావు నగరులో విశ్రాంత లైబ్రేరియన్ వక్కలగడ్డ విశ్వేశ్వరరావు మాతమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నసీంఘోరీ, అబ్దుల్ కమాల్, ఎస్సీ సెల్ జిల్లా మద్దాల వీరాస్వామి పాల్గొన్నారు.

పోప్ బెనెడిక్ట్‌కు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : విశ్రాంత పోపు బెనెడిక్ట్ చిత్రపటానికి మౌంట్ కార్మల్ చర్చి (ఆర్‌సియం)లో శుక్రవారం విచారణగురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహయగురువు రవికాంత్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. 16వ విశ్రాంత పోపు బెనెడిక్ట్ అంతిమ దివ్య సంస్కారములో భాగంగా ప్రతేక దివ్వ పూజబలిని సమర్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ మైఖేల్ మాట్లాడుతూ డిశంబర్ 31వ తేదిన బెనెడిక్ట్ విశాంత్ర పోపు ప్రభునందు నిద్రంచారన్నారు. అయన మృత´దేహన్ని రోమ్ నగరంలోని పునీత పేతురు బృహద్దేవాలయంలో అంతిమ వీడ్కోలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిష్టర్లు, ఉపదేశకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

ఐద్వా పతాకం ఆవిష్కరణ



ప్రజాశక్తి-వన్‌టౌన్ ఆలిండియా ఐద్వా మహాసభ సందర్భంగా 52వ డివిజన్లో శుక్రవారం ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఐద్వా జెండాను ఆర్.తులసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎవివి నాగమణి, జి.ధన సూర్యవతి, బి.నాగలక్ష్మి, కె.వెంకటరత్నం, వి స్వప్న, ఎం లక్ష్మీ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు హిందూ హైస్కూల్ విద్యార్థిని

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 11 నుంచి 15 వరకు రాజస్థాన్‌లోని దిద్వానాలో జరిగే జాతీయ జూనియర్ హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు విజయవాడ హిందూ హైస్కూల్ విద్యార్థిని బి.పుష్ప ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.



పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి మోహన్‌రావు మాట్లాడుతూ పుష్ప ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతోందని తెలిపారు. ఇటీవల కదిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పుష్ప జిల్లా జట్టుకు నాయకత్వం వహించి చక్కటి ప్రతిభ కనబరచడం ద్వారా రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. పుష్పను ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంవి సత్యప్రసాద్, ఎస్ లక్ష్మి,, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు కెవిఆర్ కిషోర్, కార్యదర్శి జె.సింహాచలం అభినందించారు.

మిర్చి పంటల పరిశీలన


ప్రజాశక్తి-వత్సవాయి: సస్యరక్షణ చర్యలతో పంటలను పురుగులు, తెగులు నుంచి కాపాడుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. మండల కేంద్రమైన వత్సవాయిలో శుక్రవారం మిర్చి పంటలను ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు విశాలాక్ష్మి, డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ శిరీష పరిశీలించారు.



రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నల్ల తామర పురుగు ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బాలాజీకుమార్, వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్, జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు సి హెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గంపలగూడెం: అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.3.87 కోట్లతో చేపట్టనున్న కొత్తపల్లి రహదారి పనులకు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వైపి రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్టర్ నాణ్యతలో రాజీ పడకుండా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జిల్లా పరిషత్ సభ్యుడు కోట శామ్యూల్, ఏఎంసి అధ్యక్ష ఉపాధ్యక్షులు సీలం నాగనర్సిరెడ్డి, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నరెడ్ల ఓగిరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: దొనబండ, ఇబ్రహీంపట్నం, కిలేశపురం గ్రామాల్లో 50 మంది పేదలకు నూతన వస్త్రాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతపల్లి దాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్‌ఓ కెవియస్ నారాయణ, గొల్లపూడి విద్యుత్‌శాఖ ఏఈ అనిల్‌బాబు వితరణతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



ప్రార్థన చేసే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడి ప్రకారం ప్రతిఒక్కరు సమాజ సేవలో భాగం కావాలని సూచించారు.

'మార్పునకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి'



మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు మెహతె

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, అప్పుడే వారు సమాజానికి అవసరమైన మంచి పౌరులుగా ఎదుగుతారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రొఫెట్రావ్ మెహతె అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ, భారతీయ యువశక్తి ట్రస్ట్ (ఢిల్లీ) సంయుక్త ఆధ్వర్యంలో మెంటర్‌షిప్ శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెహతె మాట్లాడుతూ విద్యార్థులను సమర్ధవంతంగా తీర్చిదిద్ది సమాజానికి అవసరమైన శక్తులుగా అందించే క్రమంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. అయితే ప్రపంచవ్యాపితంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులకు మరింత సమర్ధవంతమైన బోధన అవసరమని, ఆ క్రమంలో అధ్యాపకులు సైతం తమను తాము చక్కగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులనే కాకుండా అధ్యాపకులను సైతం సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కళాశాల నిరంతరం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: అర్హత వున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ఇస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం విద్యాధరపురంలోని షాదీఖానాలో 34, 35, 39, 40, 41, 42, 43, 44, 45, 55, 56 డివిజన్లలో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారమే పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, ఇర్ఫాన్, మైలవరపు రత్నకుమారి, వైసీపీ నాయకులు మైలవరపు కృష్ణ, కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

49వ డివిజన్‌లోని 169వ సచివాలయం పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్, బుదాల శ్రీను, సుధీర్, చేపురి శ్రీను, యాత్రజొన్నా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వైసిపి పాలనలో భూకబ్జాలకు అంతే లేదు: బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసీపీ పాలనలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రోజు రోజుకీ భూ కబ్జాలకు అంతు లేకుండా పోతున్నాయని టిడిపి మైనార్టీ నాయకులు ఎమ్మెస్ బేగ్ ఆరోపించారు. శుక్రవారం వన్‌టౌన్‌లోని తెలుగుదేశం పార్టీ పశ్చిమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో జరిగిన అక్రమాలు నియోజకవర్గంలో ఎన్నడూ జరగలేదని అన్నారు. సాక్షాత్తు శాసన సభ్యుడే ట్రస్ట్ పేరు మీద ఎర్ర కట్ట క్రింద భూ కబ్జాకి పాల్పడ్డారని, ఇటీవల కాలంలో ఓ ముస్లిం కుటుంభానికి చెందిన భూమి కబ్జాకి గురైందని మీడియా ద్వారా తెలుస్తోందని, బాధితులు బయటకు వచ్చి చెప్పేందుకు కూడా భయపడుతున్నారని అన్నారు. ఇటీవల సితార సెంటర్‌లో కమర్షియల్ ప్రాంతంలో కార్మిక శాఖ స్థలాన్ని ప్రభుత్వమే జీవో పేరుతో కబ్జాకి దిగిందన్నారు.

ఎంఎస్‌కెల పాత్ర పెరగాలి : సిఐ

ప్రజాశక్తి-విజయవాడ: శాంతి భద్రతా పరిరక్షణ, మహిళలకు రక్షణ కల్పించడంలో మహిళా సంరక్షణా పోలీసుల (ఎంఎస్‌కె) పాత్ర పెరగాల్సి ఉందని కృష్ణలంక పోలీస్టేషన్ సిఐ ఎంవి దుర్గారావు అన్నారు. కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలో ఉన్న 32 సచివాయాలలోని ఎంఎస్‌కెలతో పోలీస్టేషన్‌లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐ దుర్గారావు మాట్లాడుతూ...కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రధానంగా మహిళలకు రక్షణగా నిలవడంలో ఎంఎస్‌కెలు విధులు జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. మహిళల భద్రత విషయంలో కానీ, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ అసాంఘిక శక్తులను నివారించడంలో ఎంఎస్‌కెలు ఎప్పటికప్పుడు విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, శాంతిభద్రతలను పరిరక్షించాల్సి ఉందన్నారు. కోడిపందాలు, పేకాటవంటి జూదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వృద్ధ మహిళల పట్ల ఇళ్లల్లో ప్రేమ చూపించక నిరాదరణకు గురైన వారి పట్ల ప్రేమ కనపరిచి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాధితులకు ఎంఎస్‌కెలు అండగా నిలవాల్సి ఉంటుందన్నారు. ఒంటరి మహిళలు వేధింపులకు గురికాకుండా, వారిపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కులాలు, మతాలు, గ్రూపులుగా జనం విడిపోయి ఏదేని అల్లర్ల చేయడానికి పూనుకుంటే అటువంటి సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండి వాటిని ఎంఎస్‌కెలు నివారించాల్సి ఉంటుందన్నారు. మహిళా రక్షణలో ఎంఎస్‌కెల పాత్ర పెరగాల్సి ఉందన్నారు.

వైసిపి కార్యాలయం పేరుతో ప్రభుత్వ స్థలం కబ్జా : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసీపీ కార్యాలయాల నిర్మాణం పేరుతో సితార సెంటర్ వద్ద రూ.20 కోట్లు విలువైన ప్రభుత్వానికి చెందిన లేబర్ డిపార్ట్‌మెంట్ భూమి కబ్జాకు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు రంగం సిద్ధం చేస్తున్నారని జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ ఆరోపించారు. శుక్రవారం ఆ స్థలాన్ని ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ సితార ప్రధాన కూడలి వద్ద ఉన్న ఈ విలువైన స్థలాన్ని కాపాడతామని, ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేలా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. వైసిపి కార్యాలయం శంకుస్థాపన చేస్తే జనసేన తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొమ్ము రాంబాబు, మల్లెపు విజయలక్ష్మి, బొట్టు సాయి పవన్‌కళ్యాణ్, జగదీష్, సోమీ మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



సితార సెంటర్ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న పోతిన మహేష్

నెలాఖరున విఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ: విఎంసి కౌన్సిల్ సమావేశం ఈ నెల చివరి వారంలో జరగవచ్చని తెలిసింది. మూడు మాసాలకొక సారి జరిగే కౌన్సిల్ సమావేశం గత ఏడాది అక్టోబర్ 30న నిర్వహించారు. చిన విషయం తెలిసిందే. గత సారి రెండు వారాల ముందుగానే అధికార వైసిపి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సారి జనవరి 20 తరువాత కౌన్సిల్ నిర్వహించాలని అధికారపక్షం నిర్ణయించినట్లు సమాచారం. డివిజన్లలో నెలకొన్న వివిధ సమస్యలు, ఆయా అంశాలపై ప్రతిపాదనల రూపంలో కార్పొరేటర్లు ఇప్పటికే సెక్రటరీ సెల్ కార్యాలయానికి పంపిస్తున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ వితరణతో అందించిన "జగనన్న స్ఫూర్తి" స్టడీ మెటీరియల్ ను పదవ తరగతి విద్యార్థులకు నున్న లో విజయవాడ రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు యర్కారెడ్డి నాగిరెడ్డి శుక్రవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ కామినేని కోటేశ్వరరావు, ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవిప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది మనోహర్ కుమార్ పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి బొత్స

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతుల శుక్రవారం ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఫెర్రీకి చెందిన నడకుదిటి శ్రీనివాస్(47) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాస్ సేల్స్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఇబ్రహీంపట్నంలోని ఒక స్థల వివాదంలో గొల్లపూడి ప్రసాద్ తలదూర్చి శ్రీనివాస్‌ని అనేకసార్లు బెదిరించాడు. సైకం సత్యనారాయణ, యుగంధర్ తీర్థమని చెప్పి ఏదో ద్రావకం ఇచ్చి శ్రీనివాస్‌ను చంపారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇబ్రహీంపట్నం సిఐ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెక్కు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నగర పంచాయతీ పరిధిలో 20వ వార్డుకు చెందిన దాసరి గోపాలకృష్ణకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.40 లక్షల చెక్కును చెక్కును ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జయరామ్, వైసిపి నాయకులు కర్రి రవీంద్రబాబు, నెలకుదిటి శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్ నందు టిడిపి ఆధ్వర్యంలో బివి సాగర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, షేక్ సత్తార్, గుంజ నరసయ్య, వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు, ఇర్రి నరసింహారావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్నిఏమాత్రం పట్టించుకోవటం లేదని పలువురు టిడిపి నాయకులు విమర్శించారు. టిడిపి కమిటీల ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జరిగాయి.

బంటుమిల్లి : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల


బంటుమిల్లి మండలంలో


ఉంగుటూరు మండలంలో

సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోవటం లేదని టిడిపి పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బంటుమిల్లి మండలం ములపర్రు పంచాయతీలో గొల్లగూడెం దళితవాడలో 'ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం జరిగింది. రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బొల్లా వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, మాజీ గ్రామ ఉప సర్పంచ్ శ్రీను, మాజీ గ్రామ సర్పంచ్ ప్రసాద్, బూత్ కన్వీనర్ సుంకర మాధవుడు, యూనిట్ ఇంఛార్జి వెంకటేశ్వరరావు, మోడీ బూత్ కన్వీనర్ కట్టా శేషగిరి, ఎస్‌సి విభాగం నాయకులు మునిపల్లె సుధాకర్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు ఇల్లూరి లీలాకృష్ణ, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, జె.కొండ,అముదాలపల్లి బోర్డ్ నంబర్ ప్రసాద్, భూపతి రమేష్, సుధాకర్,కట్టా స్వామి, తమ్ము శ్రీను, నానాజీ, ఆటో నాని,రాజులపాటి మధు, మోహనరావు, రమేష్, గంగుల వీరబాబు, కొండ, రాజారావు, రమణయ్య పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని వెంట్ర


పెదపారుపూడి మండలంలో


నాగాయలంకలో

ప్రగడ గ్రామంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజామాట్లాడారు. వైసిపి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా దిగజారిందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (వంటి), మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ సర్పంచ్ గొర్రెపర్తి రవికుమార్, టిడిపి నాయకులు కూచిపూడి సుబ్బయ్య, కలపాల కిషోర్, లెనిన్, వెంకటనారాయణ, గ్రామస్తులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నాగాయలంకలో 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం జరిగింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికారప్రతినిధి లకనం నాగాంజనేయులు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ మండవ బాలవర్ధిరావు, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి మండలి ఉదయ భాస్కర్, నాగాయలంక సర్పంచ్ కైతేపల్లి అంకాలు, ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు మంచాల మహేంద్ర, నాగాయలంక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పాల ప్రసాద్, మత్స్యకార నాయకులు నాగిడి తాతారావు, చిట్టా అన్నపూర్ణయ్య, ఎంపీటీసీలు లంకే శ్రీనివాస ప్రసాద్, పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, మాజీ ఎంపీటీసీ బొండాడ గణపతిరావు, ఆలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ పాలన అత్యంత అప్రజాస్వామికంగా ఉందని టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి విమర్శించారు. వైసిపి ప్రభుత్వ పాలనను వ్యతిరేకిస్తూ టిడిపి ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మధిరపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మల రామకృష్ణ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మధిరపాడు బివిఎవి భూపతి నాగేంద్ర, ముప్వా సుబ్బారావు, భూపతి శ్రీనివాసరావు, తుమ్మల కమలాకుమారి, ముప్వా పద్మజ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జోజి కుటుంబానికి పరామర్శ

ఆత్కూరు గ్రామంలో తుమ్మల రమేష్ (జోజి) గుండె సంబంధిత వ్యాధితో మరణించగా ఆయన భౌతికకాయాన్ని టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, ఆత్కూరు గ్రామ పార్టీ కార్యదర్శి సుజన్ బాబు, భాస్కరరావు, వంగా వినయ్ తదితరులు ఉన్నారు.

ఎంఎల్‌ఎ వంశీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం

సాయం కోసం ఎదురు చూసే పేద వారికి నేనున్నా అంటూ వేలాది రూపాయలు సహాయం చేసి యువతుల భవితకు భరోసా కల్పిస్తున్న నేత ఎమ్మెల్యే వంశీ అని విజయవాడ ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొమ్మా కోట్లు అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామానికి చెందిన షేక్ గుల్జార్ ఇద్దరు కుమార్తెలు షేక్ పర్వీనా, షేక్ రహిమాలు ఎంబీఏ పూర్తి చేశారు. కర్వీన ఇబ్రహీంపట్నం మండలం లోని నిమ్రా కళాశాలలో చదివింది.


విద్యార్థినులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

రహిమా విజయవాడ కేబీఎన్ కళాశాలలో చదువుకుంది. చదువు పూర్తి చేసినా ఫీజులు పెండింగ్ పడడంతో సర్టిఫికెట్లు నిలుపుదల చేశారు. ఉద్యోగానికి వెళ్లే సర్టిఫికెట్లు అడుగుతున్న నేపథ్యంలో ఫీజులు కట్టేందుకు తండ్రి లేదు. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ గ్రామ సర్పంచ్ శీలం రంగారావు వద్దకు వెళ్లి వారి సమస్యలు చెప్పుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీని కలిసి చెప్పగా వెంటనే ఆయన స్పందించి ఒక్కొక్కరికి రూ.30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గన్నవరం లోని పార్టీ కార్యాలయంలో కొమ్మా కోట్లు చేతుల మీదుగా సహాయం సొమ్మును వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కోనేరు సుబ్బారావు, రామిశెట్టి వెంకటేశ్వర రావు, ఎనికెపాడు సర్పంచ్, రాచమల్ల పూర్ణ చంద్రరావు, గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, బి.రాజేంద్ర ప్రసాద్, బొప్పన కృష్ణ, పైలా శ్రీను, చెన్ను కమల్ రాజ్, కైలె శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి 110 ప్రత్యేక బస్సులు

మచిలీపట్నం ఆర్‌టిసి డిపో మేనేజర్ టి.పెద్దిరాజు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికులు తక్కువ చార్జీతో ప్రయాణం చేయొచ్చునని ఎపిఎస్‌ఆర్‌టిసి బందరు డిపో మేనేజర్ టి.పెద్దిరాజు తెలిపారు. ఎగువ, దిగువ ప్రయాణానికి ఏక కాలంలో రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దిగువ ప్రయాణాఛార్జీలో 10 శాతం రాయితీ



ఉంటుందని వివరించారు. సంక్రాంతి పండుగ రోజుల్లో మచిలీపట్టణం డిపో నుండి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు నగరాలకు సుమారు 110 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజూ నడపబడుతున్న షెడ్యూల్ సర్వీసులకు అదనంగా ప్రయాణికుల రద్దీని అనుసరించి సాధారణ ఛార్జీలతో అదనపు బస్సులు నడుపుతున్నామన్నారు. రాయితీ కోసం ఆన్‌లైన్ రిజర్వేషన్, ఆథరైజ్డ్ టికెట్ బుకింగ్ (ఏటిబి), బస్సు స్టేషన్ కౌంటర్లలో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి 16వ తేదీ వరకు అదనపు సర్వీసులకు అడ్వాన్స్ రిజర్వేషన్ చేసుకోవచ్చునన్నారు. ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మరిన్ని సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలంలోని పెద అవుటపల్లి, పొట్టిపాడు, ఇందుపల్లి,నందమూరు గ్రామంలో నూతన లబ్ధిదారులకు శుక్రవారంనాడు పింఛన్లు వైసిపి గ్రామ కన్వీనర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పంపిణీచేశారు. లబ్ధిదారులు సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి.సరోజిని, బి.తిరుపతమ్మ, పెద అవుటపల్లి సర్పంచ్ కె.జ్యోతి, పొట్టిపాడు సర్పంచ్ పొట్టిపాడు, ఇందుపల్లి సర్పంచ్ బి.వెంకటలక్ష్మి, నందమూరు సర్పంచ్ టి.బేబీ, ఎంపిటిసి సభ్యులు సున్నం విజయ కుమారి, వేగే హిమ బిందు, కురాకుల వెంకట్రామయ్య, తలశిల వెంకట దుర్గా నారాయణ ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ కన్వీనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలి : రాజా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

శిష్టకరణం కులానికి సంబంధించి బిసి ధ్రువీకరణ పత్రాలు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా రాయలసీమలో ఇవ్వడం లేదని రాష్ట్ర శిష్టకరణ తెలుగుదేశం రాష్ట్ర కన్వీనర్ అక్కుమహంతి రాజా పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జడ్జి అంబటి శంకర్ నారాయణను రాజా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణం కులం ఇంటి పేరు సంబంధించిన సర్టిఫికెట్, రాష్ట్ర జిల్లా పట్టణ రిజిస్టర్ కమిటీలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాల ఆధారాలతో కులధ్రువీకరణ పత్రాల జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నెంబర్ పి మాధవి లత, ఆల్ ఇండియా శిష్టకరణం కోశాధికారి గుమ్మా ఉమా శంకర్, డి నరేంద్ర, అక్కుమహంతి ఓం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

హౌసింగ్ బోర్డ్ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతులు జరుగుతున్నందున శనివారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈడేపల్లి శ్రీనివాస్ నగర్ కాలనీ, పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ కాలనీ, నారాయణపురం, పంబలగూడెం, టెంపుల్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, పాత హౌసింగ్, బోర్డ్ కొత్త హౌసింగ్ బోర్డ్, మాచవరం,ఆనందపేట, వలంద పాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని మచిలీపట్నం ఎపిసిపిడిసిఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భాస్కరరావు తెలిపారు.

బడుగు నాగేశ్వరరావుకు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

తోట్లవల్లూరు మండలంలోని వల్లూరు పాలెం గ్రామానికి చెందిన సిపిఎం నేత బడుగు నాగేశ్వరరావు (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బడుగు నాగేశ్వరరావు, బడుగు శ్రీమన్నారాయణలు ఉయ్యూరు వైపు నుంచి తమ స్వగ్రామం వల్లూరు పాలేనికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో యాకమూరు గ్రామ సమీపంలో ఎడ్ల బండి తగిలి ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న బడుగు నాగేశ్వరరావుకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై వెనక కూర్చున్న బడుగు శ్రీమన్నారాయణకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు నాగేశ్వరరావుకు భార్య, కుమార్తె,కుమారుడు ఉన్నారు. నాగేశ్వరరావు మృతి గ్రామంలో, కుటుంబ సభ్యులు, సిపిఎం నేతల్లో విషాధం నింపింది. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు గాదె సుబ్బారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, ఏమినేని లెనిన్, బడుగు మదన్, జుజ్జవరపు ఏసేపు, ఒంద్రు నాగేశ్వరరావు, సింహాద్రి రాంబాబులు నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించారు. సిపిఎం జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. నాగేశ్వరరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన భౌతికకాయానికి కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు జరిగాయి. సిపిఎం నాయకులు మాట్లాడుతూ నాగేశ్వరరావు పార్టీలో బలమైన నాయకుడిగా ఉన్నారన్నారు. గ్రామంలో జరిగిన అనేక ఇసుక ఉద్యమాల్లో పాల్గొని, ఇసుక కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటం చేశారని గుర్తుచేశారు. అనేక భూ ఉద్యమాల్లో పాల్గొని పేదల పక్షాన నిలబడి భూస్వాములకు ఎదురొడ్డి అనేక ఉద్యమాలు నడిపిన నాయకుడని వివరించారు. పార్టీకి నిబద్ధుడై ఉన్నాడన్నారు. తన కుటుంబం సైతం సిపిఎం కుటుంబంగా ముద్ర వేసుకుందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ప్రజాశక్తి పత్రిక



ఏజెంటుగా సుదీర్ఘకాలంపాటు పనిచేశారన్నారు. పత్రిక అభివృద్ధికోసం కూడా తోడ్పాటును అందించారని పేర్కొన్నారు. నాగేశ్వరరావు మృతికి సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎపి కౌలు రైతుసంఘం ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా అధ్యక్షులు కె.శివ నాగేంద్రం, నాయకులు శీలం ప్రకాశరావు, సిహెచ్.సుబ్బారావు, వల్లూరు పాలెం గ్రామ నాయకులు సంతాపం తెలిపారు.

రోడ్ల నిర్మాణ పనుల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణలోనే ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు జరగాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సర్కిల్ -3 పరిధిలోని 15వ డివిజన్ వెలగపూడి సుబ్బారావు క్రాస్ రోడ్స్‌లో సిసి రోడ్లను, 16వ డివిజన్ రామలింగేశ్వరనగర్ 10 ఎంఎల్‌డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసు కొని పలు సూచనలు చేశారు. 15వ డివిజన్ వెలగపూడి సుబ్బారావు క్రాస్ రోడ్స్‌లో నూతనంగా వేసిన సిసి రోడ్లను రీబౌండ్ హ్యామర్‌తో పనుల నాణ్యతను, రోడ్డు లోతు పరిమాణం నిబంధన ప్రకారం ఉన్నదీ లేనిది స్వయంగా పరిశీలించారు. సదరు రోడ్ల బిల్లులను తనిఖీ చేశారు. అలాగే 15వ డివిజన్‌లోని పార్కులో అభివృద్ధి పనులకు సంబంధించి వాటి బిల్లులను పరిశీలించారు. తదుపరి 16వ డివిజన్ రామలింగేశ్వరనగర్ 10 ఎంఎల్‌డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో నూతనంగా టాయిలెట్లు, కాంపౌండు వాల్ నిర్మాణం, ప్లాంట్లో తలుపులు, కిటికీలను మార్చడం వాటన్నింటినీ పరిశీలించి, ప్లాంట్లోని పంపింగ్ స్టేషన్ లోపల పంపింగ్ హౌస్‌కు పెయింటింగ్స్ వేయాలని, లోపల ఉన్న వేస్ట్ చెత్తను బయట వేసి గ్రీనరిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈపర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No.A.A/C.F/No. 151 Of 2022

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen..,
... Disputant.
And
1. Mr.Singamsetti.Srikanth, S/o. Nageshwar rao, DOB: 16-06-1991, Occ: Business, R/o.H.No. Revuru Road, Opp: S.B.H Bank, Mellachervu Mandal Suryapet Dist.
2. Mr.Singamsetti. Mallikarjuna Rao, S/o. Nageshwar Rao, DOB: 09-04-1990, Occ: Business R/o.H.No:1-2, Pedavaram Village, Nandigama Mandal Krishna Dist.
3. Mr.Samula. Saidireddy S/o.Gurwareddy, DOB: 04-03-1982, Occ: Business., R/o.H.No: 4-1, Near:Check Post, Rampuram Village, Mellachervu Mandal, Suryapet Dist.
4. Mr.Veeraiah. Ramisetti S/o.Rangaiah, DOB: 04-09-1988, Occ: ARTISAN GR-1, 132KV Sub Station Rampuram village Mellachervu mandal Suryapet Dist., R/o.H.No: 3-86, Gudimalkapuram Village,Mellachervu Mnadal Suryapet Dist.
...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 23-01-2023 at 11.00 A.M.at district register office municipal complex, nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //

DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON□BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
O.S. NO. 179/2021

Between :
Chilakapati Padmaja ... Plaintiff
and
Pattela Siva Parvathi and 3 others
... Defendants 1 to 4

నోటీసు అమలు నిమిత్తం పత్రికా ప్రకటన

పై నెంబరు దావాను వాది ప్రతివాదులపై దాఖలు చేయగా,
మొదటి ప్రతివాది : పట్టెల శివపార్వతి, భర్త లేటు రామకృష్ణయ్య, నివాసం పేరకలపూడి గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరుజిల్లా.
2వ ప్రతివాది : పట్టెల శ్రీదేవి, భర్త లేటు శ్రీనివాసరావు, నివాసం : డోర్ నెం.40-9-191, 3బి-1, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, గుప్తా కళ్యాణ మండపం వద్ద, విజయవాడ.
4వ ప్రతివాది : కమ్మెల సంధ్య, భర్త : కిషోర్, తండ్రి : లేటు శ్రీనివాసరావు, నివాసం : డోర్ నెం.40-9-191, 3బి-1, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, గుప్తా కళ్యాణ మండపం వద్ద, విజయవాడ. అనువారలకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందని కారణంగా ఈ ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా 23-01-2023న ఉదయ 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై, మీరుగాని, మీ తరపున న్యాయవాది గారి ద్వారా గానీ ఆక్షేపణ తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయటం జరుగుతుంది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

ఇట్లు
గరిమెళ్ళ దైవప్రసాద్,
వాది తరపు న్యాయవాది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No.A.A/C.F/No. 147 Of 2022

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen..,
... Disputant.
And
1. Mrs.Tumma.Lohitha, D/o. Shankar rao, DOB: 15-06-1987, Occ: Business., R/o.H.No. 19-370, Muthireddykuntta, Miryalagudem, Nalgonda Dist.
2. Mr.Jampala. Sambashiva Rao, S/o. Venkaiah, DOB: 28-06-1968, Occ: Driver APSRTC Staff Code 361197, Jagaiahpet Mandal Krishna Dist.., H.No:- 5-188, Seetharampuram, Jagaiahpet Mandal, Krishna Dist.
3. Mrs.Malothu. Bharathi, W/o.Bixapathi, DOB: 04-04-1981, Occ: Manikanta Fruits., R/o.H.No: 19-662/a, Muthireddykuntta Miryalaguda Nalgonda Dist.
4. Mr.Mamidi. Kanakaraju S/o. Nagamuthu, DOB: 10-08-1985,Occ: Raju Fruits R/o.H.No. 19-370, Muthireddykuntta Miryalaguda Mandal Nalgonda Dist
5. Mr.Bhukya. Laxman S/o. Sunder, DOB: 20-02-1985,Occ:Laxman Nayak Dry Fruits R/o.H.No. 19-520, Muthireddykuntta Miryalaguda Mandal Nalgonda Dist
...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 23-01-2023 at 11.00 A.M.at district register office municipal complex, nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //

DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED PERSONS
See Section 82/83 Cr.P.C.

Whereas complaint has been made before me that accused person Mr. Alapati Pradeep S/o (late) Srinivasa Purna Chandra Rao D. No: 5-28-B1. Nakkala Kaluva Road, Gudivada, Krishna Dist. has been committed (or is suspected to have committed) the offence of the Drugs & Cosmetics Act for violation of 18(c) and punishable under section 27(b) (ii) of the act and it has been returned to a warrant of arrest there upon issued that the said Mr. Alapati Pradeep S/o (late) Srinivasa Purna Chandra Rao have absconded (or is concealing himself to avoid the service of the said warrant) proclamation is hereby made that the said Mr. Alapati Pradeep S/o (late) Srinivasa Purna Chandra Rao D. No: 5-28-B1. Nakkala Kaluva Road, Gudivada, Krishna Dist. in PRC 12/2018 are required to appear before this court to answer the said complaint on or before 10 AM of 16.02.2023.

By Order
Additional Judicial first Class Magistrate, Gudivada

IN THE COURT OF THE HON□BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA.
E.A. 208/19, EP 85/16, OS 929/11

Between :
Godavarthi Anjaneyulu (Died)
and Two others (LRS) ... Petitioners / DHR
and
Gajavalli China Venkateswara Rao
... Respondents / JDR
To,
Gajavalli China Venkateswara Rao, S/o Hanumaiah, Hindu, Aed 59 years, Business, R/o D.No. 11-14-5, Velagaleti vari street, 1 town, Vijayawada-1, ..JDR

పై నెంబరు ఇ.ఎ. చనిపోయిన డిహెచ్ఆర్ తాలూకు వారసులు తమని డిహెచ్ఆర్‌కు వారసులుగా ఈ ఇ.పి.లో ఇంప్లీడు చేయమని శ్రీ కోర్టువారి ఎదుట పిటీషను దాఖలు చేసిన దరిమిలా జెడిఆర్‌కు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందనందువలన పత్రికాముఖంగా సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ఆఫ్ సమన్స్ జారీ చేసినారు. పై ఇ.ఎ. ది. 30-1-2023 నాటికి వాయిదా అయివున్నది. కావున పై తెలిపిన జెడిఆర్ వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయగా గానీ, లేక వకీలుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల సదరు ఇ.ఎ. మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది: 30-1-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

జి.రామచంద్రరావు,
న్యాయవాది, విజయవాడ-3.
సెల్ : 94930 61519

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ 125/2017

కటికి సత్యనారాయణ .... వాది
వర్సెస్
గుడె భారతి .... ప్రతివాది
టు,
గుడె భారతి
తండ్రి: ప్రసాదరావు, హిందూ,
జనార్ధనపురం గ్రామం మరియు పోస్టు
గుడివాడ మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావాను వాది నీ పైన దావా షెడ్యూలు భూమిని గురించి పర్మినెంట్ ఇన్‌జంక్షన్ ఉత్తర్వులు కోరుతూ దావా దాఖలు చేసి ఉన్నాడు. ఈ దావా నందు ప్రతి వాది అయిన నీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుతున్నావు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 20-01-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ: 20-01-2023

ఆర్‌వి.నాగేశ్వరశాస్త్రి
అడ్వకేట్, మార్కాపురం

వేలం ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
EP 31/2017 in OS 44/2013

Between :
Yegireddy Kumar @ Yegireddy Prasanna Kumar, S/o Sreedhar, Hindu, age 53 years, R/o Jamidintakurru, Pedaparupudi (M), Krishna District. ... DHR
And
Yenereddy Bhagya Lakshmi, W/o Raja Reddy, Hindu, age 48 years, House wife, R/o Jamidintakurru, Pedaparupudi (M), Krishna District. ... JDR

ఈ నెంబరులో జెడిఆర్ మార్టుగేజ్‌గా వుంచబడిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని యీ నెంబరు డిక్రీ బాకీ వగైరాల ఖర్చులకు గాను టెస్ట్ కాబడి వేలం నిమిత్తం ది. 23-1-2023 తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు పై కోర్టువారి యెదుట వేలం జరుపబడును. కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

Property situated in Jamidintakurru village, Pedaparupudi Mandal, Gudivada sub Registry, Krishna District.
House site of an extent of 242 Sq. yards = 221.28 Sq. Metres and a Terraced building therein Rs. No. 58/2 of Jamidintakurru Village and panchayat and the same is situated with in the following boundaries :-
East : Site of Shaik Peerusa - 58 1/2 Links South : site of Pasupuleti Rama Krishna - 87 Links West : Panchayat Road - 54 1/2 Links North : site of Pasupuleti Koteswara Rao - 93 links.
DHR Value : Rs.1,50,000/-
Ameena Value Rs. 9,00,000/-
NB :- గుడివాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో షెడ్యూలు దాఖలా ఆస్థికి ది.1-1-1995 నుండి 13-2-2017 తేదీ వరకు ఇ.సి. తీసుకోవటమైనది. ఇ.సి. దాఖలా 1/8 ఎంట్రీ ప్రకారం ది. 23-2-2013, 20-2-2013 తేదీన బాలసాని భవానీశంకర్ గారి పేరున Yenereddy Bhagya Lakshmi (JDR) క్రయ దస్తావేజు వ్రాయించి ఇచ్చియున్నారు. కాని 2/8 ఎట్రీ ప్రకారం ది.20-5-2008 తేదీన డిహెచ్ఆర్ పేర జెడిఆర్ రూ.40,000/-కు అస్వాధీన తనఖా దస్తావేజు వ్రాయించి ఇచ్చినారు. సదరు బాకీ దావా బాకీ అయినందున 1/8 ఎంట్రీ ప్రకారం క్రయ దస్తావేజు దావా బాకీ దరిమిల అయినందున లోబడవలసిన అవసరం లేదు. Free of encombarence గా వేలం కావలెను. E.C. దాఖలా 3/8 ఎంరటీ ప్రకారం ది. 22-3-2007 తేదీన జెడిఆర్ వి.దమయంతి గారి వద్ద క్రయం పొందినందున Free of encombarenceగా వేలం కావలెను. E.C. దాఖలా 6/8 ఎంట్రీ ప్రకారం ది.29/4/1998 తేదీన జెడిఆర్‌కు అమ్మిన వారి పేర Reddy Rajeswaramma గారు Giftdeed వ్రాయుట ద్వారా జెడిఆర్‌కు అమ్మిన వారికి హక్కు సంక్రమించినందున Free of encombarenceగా వేలం కావలెను.

వేలం తేది 23-1-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

గుడివాడ
ది:5-1-2023

పామర్తి శ్రీనివాసరావు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది,
గుడివాడ.

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA.
O.S. NO. 144/2021

Between :
Bishwanath Paul ... Plaintiff
and
Mohammad Shahid Rabbani ... Defendant
To,
Mohammad Shahid Rabbani, S/o Mohammad Galib, R/o Opp : Smile Hospitals, American Hospital Road, Vijayawada-15.

పై నెంబరు దావాను ప్రతివాదిపై ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం వేసియున్నారు. పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 25-01-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు ప్రతివాది ది.25-1-2023వ తేదీ ఉదయం 10-30 గ.లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా 25-01-2023

V.Raja Suresh
Advocate,
D.No. 41-15-33/1,
Old Post Office Road,
Krishna Lanka, Vijayawada-13.

మహారాజ శ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.241/2019

Between:
Kothapalli Sivaiah ... Plaintiff
and
K.Ramanamma ... Defendant
To K.Ramanamma w/o Nagi reddy, Hindu, aged about 55 years, R/O Door no.20-4 16/B, basava taraka nagar, 1st line, near I.P.S.church, new Ayodhya nagar, vijayawada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని మార్లు దావా నోటిసులు పంపించి యున్నను సమన్లు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు పై దావాలో ప్రతివాదికి సమన్లు అమలు జరుపుటకు గాను పత్రికా ముఖముగా ప్రచురణ పంపించుట ద్వారా సమన్లు అమలు జరుపవలెనని ఆదేశించి యున్నారు. కావున పై దావా లో ప్రతివాదికి సమన్లు అమలు జరుపుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు ఈ పత్రిక ప్రచురణ జరిగినది. ఓ.యస్.నెం.241/2019లో పై ప్రతి వాది మీరు శ్రీ కోర్టు వారి ముందు హాజరు అవుటకు 20.01.2023వ తేదికి వాయిదా వేసి యున్నారు.కావున పై తేదీన శ్రీ కోర్టు కు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకొనగలందులకు లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడునని తెలియజేయటమైనది...శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు..

షేక్ కరీముల్లా,
నందిగామ, **న్యాయవాది,**
2.1.2023 **నందిగామ, ఎన్టిఆర్ జిల్లా.**

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. 1296/2021

బిట్వీన్ :
కారుమూరి గీతాదేవి, W/o కె.వి.ఎల్.ఎన్.రాజు, హిందువు, వయస్సు 54 సం॥లు, ప్రొఫెషన్, భవానీపురం, విజయవాడ-12. ... ప్లెయింటిఫ్
వర్సెస్
పట్టెల పార్వతమ్మ అండ్ 3 అదర్స్
(2) శ్రీమతి పట్టెల శ్రీదేవి W/o శ్రీనివాసరావు, హిందువు, వయస్సు 54 సం॥లు, ఆస్తులు.
(4) శ్రీమతి కమ్మిల సంధ్య W/o కిషోర్ D/o శ్రీనివాసరావు, హిందువు వయస్సు 34 సం॥రాలు ఆస్తులు. 2 మరియు 4 వారి అడ్రస్ డోర్ నె.40-9-19/1, 3B1, గుప్తా కళ్యాణ మండపము దగ్గర, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలనీ, వెంకటేశ్వరపురం, బెంజిసర్కిల్, విజయవాడ-10.
... డిఫెండెంట్స్

పై నెంబర్ దావాలో 2 మరియు 4 డిఫెడెంట్స్ యొక్క హాజరు నిమిత్తం ది.9/2/2023 న మహారాజశ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన 2 మరియు 4 డిఫెండెట్స్ పైన ఉదహరించిన కోర్టులో ఉదయం 10-30 గ.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ లాయరుగారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది 9/2/2023

ఎస్.హెచ్.ఎన్.వి.విజయలక్ష్మీ,
పి.శేషుమోహన్
అడ్వకేట్స్, విజయవాడ.
సెల్ : 92479 59826

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.
SOP NO. 29/2022

Between :
Smt. Pulipaka Suvarnabayamma
...Petitioner
and
1) Reliance Retail Ltd. Rep by its Authorised Signatory R.O. 3rd Floor, Court House, Lokamanya Tilak Marg, Dhobi Talao, Mumbai - 400 002.
2) Reliance Retail Ltd., Rep. by its Authorized Signatory, KRVST Rajesh, Mogalrajapuram, Vijayawada-10. A.P.
.... Respondents

పైన తెలిపిన పిటీషనరు మేడూరి సుకన్య మరణించినందున ప్రతివాదులు వద్ద నుంచి రావలసిన డెత్ బెనిఫిట్స్ సొమ్ముకు తనను వారసురాలిగా గుర్తించి తన పిటీషన్‌ను విచారించి పిటీషనరును (లేటు) మేడూరి సుకన్యకు వారసులుగా డిక్లేర్ చేస్తూ తనకు Legal Heir Certificate ను జారీ చేయవలసినదిగా పైన తెలిపిన శ్రీ కోర్టువారి ముందు పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషనుపై ఎవరికైనను ఏమైనా అభ్యంతరములు వున్నవారు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనగలరు. అట్లు కాని పక్షంలో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదాతేది: 20-1-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

జి.రామచంద్రరావు,
న్యాయవాది, విజయవాడ-3.
సెల్ : 94930 61519

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 214/2022 ఇన్ ఐ.ఎ. నెం. 94/2019 ఇన్ ఓ.యస్.నెం. 37/2007

బిట్వీన్ :
రామనూళ్ళ విజయలక్ష్మీ ... పిటీషనరు/వాది
అండ్
కాజ శేషమాంబ (డైడ్) అండ్ 4 అదర్స్
.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
టు
R-2: కాజ భాస్కరరావు, S/o. రుషేశ్వరరావు, డోర్ నెం.12-76, రుస్తుంబాద, మచిలీపట్నం.
R-3: కాజ వరలక్ష్మీ, D/o. రుషేశ్వరరావు, డోర్ నెం.12-76, రుస్తుంబాద, మచిలీపట్నం.
R-4: కాజ దేవకీకుమార్, S/o. రుషేశ్వరరావు, డోర్ నెం.12-76, రుస్తుంబాద, మచిలీపట్నం.
.... రెస్పాండెంట్లు 2 టు 4.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం ది. 19-01-2023నకు వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 19-01-2023

ఇట్లు
ఓ.ఎస్.ఎ. శివకుమార్
అడ్వకేట్
డోర్ నెం.21-582-1-ఎ,
నాయర్ బడ్డీసెంటర్ దగ్గర, మచిలీపట్నం.1
సెల్ : 9246246620.

8న హాకీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

సీనియర్ మహిళలు, జూనియర్ బాలుర జిల్లాస్థాయి హాకీ జట్ల ఎంపిక ఈనెల 8న ఉదయం 10 గంటలకు చిలకలపూడిలోని పాండురంగ హైస్కూలులో నిర్వహిస్తున్నట్లు హాకీ కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రవణం హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రంతో రావాల్సిందిగా కోరారు. జూనియర్ బాలుర క్రీడాకారులు 2003 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన ఉండాలని తెలిపారు. ఎంపికైన సీనియర్ మహిళల జట్ల 11,12,13 తేదీల్లో ఏలూరులో జరిగే రాష్ట్ర అంతర్ జిల్లాల సీనియర్ మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. జూనియర్ బాలుర జట్లు 14,15,16 తేదీల్లో నంద్యాలలో జరిగే టోర్నమెంట్లలో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ : 7013786846లో సంప్రదించాలని కోరారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావొచ్చు

ప్రజాశక్తి-గన్నవరం

మనం చేసే ఒక రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందనీ, యువత రక్త దానం పై అవగాహన కలిగి వుండి, అవసరమైనప్పుడు రక్తదానం చేయడానికి ముందుండాలని రెడ్ క్రాస్ స్టేట్ కోఆర్డినేటర్ బి వి ఎస్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన రక్త గ్రూపుల నిర్ధారణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.పద్మావతి మాట్లాడుతూ రక్త దానం చేయటం ఒక మహోన్నతమైన మానవ సేవగా పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ గన్నవరం శాఖ చైర్మన్ మాధవి, ఎం.విజయకుమార్, ఎం.ప్రభాకర చౌదరి, గన్నే వెంకట్రావు, వి.కృష్ణమోహన్ పాల్గొన్నారు. ప్రసాద్,శ్రీ రామ, దుర్గారావు రక్త గ్రూపుల నిర్ధారణ టెస్టులు నిర్వహించారు.

బాధితురాలికి జనసేన పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు

మండల కేంద్రమైన కోడూరులో బుధవారం రాత్రి విధులు ముగించుకొని దానికి తన స్వగ్రామం మందపాకల ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో దారి కాచి అత్యాచారయత్నానికి ప్రయత్నించిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గాయపడ్డ మహిళ అవనగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆ మహిళను శుక్రవారం జనసేన పార్టీ నాయకులు రాయపూడి వేణుగోపాల్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు పరామర్శించి సంఘీభావం తెలిపారు. మహిళపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్ష పడేలా చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలకు ధైర్యం చెప్పి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

గ్రూప్-1 పరీక్షకు కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఈనెల ఎనిమిదోతేదీన నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్ కట్టుదిట్టంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు డిఆర్వో ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి రెండు షిఫ్ట్ లలో సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఏవైనా సమస్యలు ఏర్పడితే కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కంట్రోల్ రూమ్‌లో సెల్ : 99086 64645, 98499 03988లో సంప్రదించాలని కోరారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని మరోసారి అవకాశం ఇస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అవనిగడ్డ శాసనసభ్యులు



బుక్‌లెట్లను అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని బందలాయి చెరువు గ్రామంలో ఆయన తనయుడు సింహాద్రి వికాస్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన బందలాయిచెరువు గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారన్నారు. ఏ ఒక్క పథకంలో ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా ప్రతి ఇంటికి పథకాలు చేరేలా సీఎం పాలన సాగిస్తున్నారన్నారు. పథకాల అమలు తీరుని తెలుసుకొనేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతర్గత రహదారులు వేయించాలని పెన్షన్లు ఇప్పించాలని ఎమ్మెల్యేని కోరగా ఈ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవీ, జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.శైలజకుమారి, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ అన్నపరెడ్డి రామదాసు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, పార్టీ నాయకులు తుంగల అంకారావు, సింహాద్రి రామనాథం బాబు, పర్చూరు శ్రీనివాసరావు, గాజుల రాముడు తదితరులు పాల్గొన్నారు.



ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎస్‌విఎల్‌లో సంప్రదాయ ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అవనిగడ్డలోని ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఆటల పోటీలు కొనసాగుతున్నాయి.



ముఖ్యంగా ఇప్పటి తరానికి తెలియని గ్రామీణ ప్రాచీన క్రీడలు నిర్వహిస్తున్నారు. గురు, శుక్రవారాల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో బాలికలకు జడ కుప్పులు, తొక్కుడు బిళ్ళ, మ్యూజికల్ చైర్స్, టెన్నికాయిట్ లాంటి పోటీలు నిర్వహించారు. బాలురకు కర్ర సాము, ఏడు పెంకులు, ఉప్పు చర, వంగుడు దూకుడు, గెద్దొచ్చే కోడి పిల్ల లాంటి పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పోటీలు నిర్వహించారు.

సమయానికి ఉద్యోగులు రాక..ఖాళీగా కుర్చీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు నగర పంచాయతీ ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కల్గుతోంది. శుక్రవారం ఉదయం 11 గంటలు గడుస్తున్నా ఉద్యోగులు కార్యాలయానికి రాకపోవడంతో కుర్చీలనీ ఖాళీగా దర్శనమిచ్చాయి. కార్యాలయంలో బయోమెట్రిక్ అమలు చేయకపోవడంతో ఎవరు ఇష్టం వచ్చినప్పుడు వారు వస్తున్నారు. కార్యాలయంలో పనిచేసే ఎక్కువ మంది ఉద్యోగులు స్థానికంగా నివశించకుండా గుడివాడ, వియజవాడ, ఇతర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వచ్చి వెళ్తున్నారు. ఈనేపథ్యంలో ఉదయం 10-30 గంటలకు హాజరు కావాల్సిన ఉద్యోగులు 11



గంటలు దాటినా రావడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. సమయపాలన పాటించని వారికి మెమోలు ఇస్తామనీ, సమయ పాలన పాటించాలని ఉద్యోగులకు ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసిన విషయం తెలిసిందే. ఈనెల 16 నుంచి ముఖ ఆధారిత హాజరు అమలులోకి రానుందని నగర పంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

సిఐడి కేసుల పిపిగా కోట మెహర్ ప్రసాద్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా మచిలీపట్నం కోర్టులో సిఐడి కేసుల కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మచిలీపట్నానికి చెందిన తనను నియమించారని ప్రముఖ సీనియర్ న్యాయవాది కోట మెహర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని)లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెహర్ ప్రసాద్‌కు మచిలీపట్నం బార్ అసోసియేషన్‌లో పలువురు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు అభినందనలు తెలిపారు.



ఆక్రమణలు తొలగించాలని వినతి

గుడివాడ : స్థానిక శ్రీనివాస సెంటర్లోని మాబు సుభాని దర్గా వద్ద ఆక్రమణలు తొలగించాలని డిమాండ్‌చేస్తూ పురపాలక సంఘ కార్యాలయం ముందు ముస్లిములు ధర్నా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ముస్లింలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాసీం మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ పట్టణ మైనార్టీ పెద్దలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం, షరీఫ్, ఫజల్, అబ్దుల్ షుకుర్, దాదా బెగ్, షేక్ ఇస్మాయిల్, షాహిద్, ఖాజా, రసూల్ ఖాన్, పిర్లు బాజీ, తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద జరగనున్న యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద యువశక్తి పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని యువత కూడా రణస్థలం వెళ్లేందుకు సమాయాత్తం కావాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని యువత ఉద్యోగ అవకాశాలు లేక హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారన్నారు. వారికి ఉపాధి కల్పించి వలసలు నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, యక్కటి నాగరాజు, కమ్మిలి సాయి భార్గవ, సుధాని నందగోపాల్, గుగ్గిలం అనిల్, కోసూరి అవినాష్, గౌస్ కాటమ, బొప్పన పృద్వీ పప్పుశెట్టి, శ్రీను రాజనాల, వీరబాబు తుంగల నరేష్, గరికపాటి శ్రీను, రోహిత్, ఆంజనేయులు, హోసినేని శివ, పవన్ కళ్యాణ్, బ్రహ్మం, శ్రీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు పేర్ని నాని అభినందన

మచిలీపట్నం అర్బన్

స్థానిక సుకర్లాబాదులోని నెల్లూరు రవీంద్రభారతి స్కూలు విద్యార్థులను మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అభినందించారు. జాతీయస్థాయిలో జరిగిన సైన్సు ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో 44 బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం స్కూలులో ఆయన ముచ్చటించారు. విద్యార్థులతో సైన్సు ప్రాముఖ్యతను గూర్చి అడిగి తెలుసుకున్నారు. మంచిగా విద్యాబుద్ధులు అందిస్తున్న ఉపాధ్యాయులను సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో జి ఎం శివారెడ్డి, డీన్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ హరిణి పాల్గొన్నారు.

జూద క్రీడలకు అనుమతి లేదు : డిఎస్‌పి

అవనిగడ్డ : కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ఎలాంటి జూదాలకు అనుమతి లేదని అవనిగడ్డ డిఎస్‌పి మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పబోవన్నారు. జూద క్రీడల జోలికి వెళ్లొద్దనీ, సంప్రదాయ క్రీడలనే ఆడాలని కోరారు. ఇప్పటివరకూ డివిజన్ పరిధిలో జూదక్రీడల్లో పాల్గొన్న వారిని గుర్తించి కేసులు నమోదుచేశామన్నారు. మళ్లీ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో 33 కేసులు నమోదు చేసి 52 మందిని రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండోవర్ చేశామన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఐద్వా ఆధ్వర్యంలో కొండపల్లిలోని ఐద్వా కార్యాలయం వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు కానుకుర్తి బేబీ సరోజిని మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఇంటిలో అన్నింటిలో తానై నడిచే మగువ అన్నింటిలోను మేటి అని కొనియాడారు. ముగ్గుల పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు తూమాటి సాంబయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు సామాల వెంకటరావమ్మ, కాగిత అన్నపూర్ణ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నందిగామ: సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నందిగామ తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కే.జి నుండి పి.జి వరకూ ఉచిత విద్య అందిస్తామని, ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ వసతి గృహాలను మెరుగుపరుస్తామని, హాస్టల్‌కు సన్నబియ్యం సరఫరా చేస్తామనీ జగన్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. హాస్టళ్లలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వెంకటేష్, విద్యార్థులు గోపి, రాము, భార్గవ్, రాజా, మధు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నేతలకు ఉమా పరామర్శ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి నేతల కుటుంబ సభ్యులను శుక్రవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. కొండపల్లి మున్సిపాలిటీలో పర్యటించిన ఆయన పార్టీ నేతలు వేమూరి అజయ్, అందుగుల జాన్‌లను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ 5, 7 డివిజన్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ధారూనాయక్, జువ్వా రామకృష్ణ, జంపాల సీతారామయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని మంగొల్లు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబ్‌లను మండల వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ అన్నేపాక నరసింహారావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం చైర్ పర్సన్ సామినేని లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి రఘు, విద్య కమిటీ చైర్మన్ శెట్టి భాస్కరరావు. సర్పంచి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కాలనీలపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నగర పంచాయతీ కార్యాలయములో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన జగనన్న హౌసింగ్ కాలని లపై మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆధ్యర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జగనన్న హౌసింగ్ కాలనిల నందు ఇప్పటివరకు గహ నిర్మాణాల పురోగతి, మొదలు కానీ గహ నిర్మాణా లబ్దిదారులు అందరూ ప్రతి ఒక్కరూ వేగవంతంగా ఇంటి నిర్మాణము చేపట్టే విధముగా వారిని లబ్దిదారులను మోటివేట్ చేయాలని తెలిపారు. జగనన్న హౌసింగ్ కాలని లపై సంబంధిత సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదు అన్నారు. ప్రతి ఒక్క లబ్దిదారులను సంబంధిత లే అవుట్ లలో జరిగిన అభివద్ధిని లబ్దిదారులకు వివరించి గహ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమములో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ , హౌసింగ్ ఏఈలు, మెప్మా ఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీల నిర్వహణ అస్తవ్యస్తం

ప్రజాశక్తి-నందిగామ



నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్లో మేజిస్టిక్ హోటల్, టీ టైం వద్ద డ్రైయినేజిలు పూడికలు తీయకపోవటంతో దుర్గంధ వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైయినేజిలలో టీ కప్పులు, ప్లాస్టిక్ బాటిల్స్ పేరుకుపోయి మురుగు నీరు పారుదల లేక దుర్గంధ వాసనతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దోమలు విజంభిస్తున్నాయి. నందిగామ పట్టణంలో 50 వేల మంది జనాభా ఉన్నారు. నందిగామ నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం లో డ్రైయినేజిలు నిర్మాణం కు రూ.10 కోట్లు కేటాయించామని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. డ్రైయినేజిలు నిర్మాణం పనులలో కూడా అవకతవకలు పలు చోట్ల డ్రైయినేజిలు దెబ్బ తిన్నాయి. నందిగామ నగర పంచాయతీ ఎదురుగా రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైయినేజిలు నిరూపయోగంగా ఉండటంతో మురుగు నీరు పారుదల లేక ఆధ్వాన్నంగా ఉంది. దుర్గంధ వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే డ్రైయినేజిలు పూడికలు తీయాలని నందిగామ ప్రజలు కోరుతున్నారు. ఇన్చార్జి శానోటరి ఇన్సెపెక్టరు గురునాథం స్పందించి నందిగామ పట్టణంలో ప్రతి వార్డులో డ్రైయినేజిలు పూడికలు తీస్తున్నామని తెలిపారు.

పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్

పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయులు సాదరబోయిన ఏడుకొండలు, కాండ్రేగుల రవీంద్ర తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలోలి కశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ శుక్రవారం 50వ డివిజన్ బూస్టర్ పంపు వద్ద యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర చేతులమీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాదరబోయిన ఏడుకొండలు, గణపా రాము, నాగోతి రామారావు, పోతినీడు లోకేష్, ఈగల సాంబ, పేరం సత్యనారాయణ, పట్నాల రమణ, సోము వెంకటేశ్వర్లు, తుపాకుల వెంకటేశ్వర్లు, మొవ్వ విజయ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెత్తబుట్టలు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

పర్యావరణ కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి చెత్త సేకరణకు 3 డస్ట్ బిన్‌లు శుక్రవారం పంపిణీ చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని 20, 21 వార్డులలో డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ రావి అనూష, టిడిపి నాయకులు రావి ఫణి, వైసిపి ఇన్‌చార్జ్ కన్నెకంటి వెంకటరత్నం పాల్గొన్నారు.

తంగిరాల సౌమ్యకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యను శుక్రవారం జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్ సన్మానం చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల నాయకులు సైదా, వెంకట్రావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్ఐఐ మిస్ ఇండియా అనీషా

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎఫ్ఐఐ (ఫ్యాషన్ ఇన్ సైడ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగిన మిస్ అండ్ మిస్టర్ ఇండియా పోటీలలో నగరానికి చెందిన అనీషా మిస్ ఇండియా టైటిల్ సాధించినట్లు ఎఫ్ఐఐ వ్యవస్థాపకులు కుందన్ .కె. తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల ఓ హెూటల్‌లో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కుందన్ మాట్లాడుతూ ఎఫ్ఐఐ ఆధ్వర్యంలో తొలిసారిగా మిస్టర్ అండ్ మిస్ ఇండియా పోటీలను విజయవాడ నగరంలో నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబరు 30, 31, జనవరి 1వ తేదీన ఆడిషన్స్ నిర్వహించగా ఫైనల్స్‌లో ప్రతిభ కనపరచడంతో మిస్ ఇండియాగా అనీషా, మిస్టర్ ఇండియాగా బీమవరంకు చెందిన రాజేష్ అభి ఎంపికయ్యాడని తెలిపారు. ఐదు రాష్ట్రాల నుండి వచ్చిన వారితో ఆడిషన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఫ్యాషన్ రంగం పట్ల ఎక్కువ మంది యువత ఆసక్తి కనపరుస్తున్నారని, రానున్న కాలంలో ఫ్యాషన్ రంగం మంచి దశలో ఉంటుందన్నారు

బిఎండబ్ల్యూ మోటరాడ్ బైక్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బిఎండబ్ల్యూ మోటరాడ్ ఆల్ న్యూ వర్షన్ సూపర్ స్పోర్ట్స్ బైక్‌ను విడుదల చేసినట్లు సంస్థ అధ్యక్షులు విక్రమ్ పావాహ్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రజాదరణ పొందిన బీఎండబ్ల్యూ మోటరాడ్ ద్విచక్ర వాహనం పట్ల ఎక్కువ మంది ఎదరుచూస్తున్నారని బైక్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈవాహనాలు బీఎండబ్ల్యూ మోటరాడ్ నెట్‌వర్క్ షోరూమ్‌లలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఫిబ్రవరి నుండి డెలివరీ ప్రారంభించనున్నామని తెలిపారు. ఎక్కువ ఇంజన్ పవర్, డిజైన్, మెరుగైన ఎరోడైనమిక్స్, హ్యాండ్లింగ్ డైనమిక్స్ వంటి విశిష్టలతో బైక్‌ను రూపొందించారని తెలిపారు.

అమెజాన్ ఫ్రెష్ సూపర్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 8వ తేదీ వరకు కిరాణాతో పాటు అన్ని వస్తువులపై సూపర్ వాల్యూ డేస్ పేరుతో అమెజాన్ ఫ్రెష్ ప్రత్యేక ఆఫర్లను అందిస్తుందని సంస్థ రీజనల్ ప్రతినిధి కుమార్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. కిరాణా, ఇంటి అవసరాలు, ప్యాకేజ్డ్ ఆహారాలు, స్నాక్స్, పానియాలు, నిత్యావసరాలపై 45 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. అలాగే రూ.249 కంటే ఎక్కువ ఆర్డర్స్‌పై ఉచిత డెలివరీ ఉంటుందన్నారు. అంతేకాకుండా రూ.200 క్యాష్ బ్యాక్ అవకాశం కూడా ఉందని తెలిపారు. ఐసీఐసీఐ క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా అదనందా మరో 10 శాతం ఆదా చేయవచ్చని తెలిపారు.

మల్లెతీగ కార్టూన్ల పోటీ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : కార్టూన్ కళ అంతరించిపోకుండా పత్రికలు, సేవాసంస్థలు కార్టూన్ల పోటీలు నిర్వహిస్తూ కార్టూనిస్టుల్ని ప్రోత్సహించడం ఎంతో శుభపరిణామని సుప్రసిద్ధ కార్టూనిస్టు ఏవిఎమ్ అన్నారు. మల్లెతీగ సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ నిర్వహిస్తున్న కార్టూన్లపోటీ గోడపత్రికను శుక్రవారం విజయవాడ మల్లెతీగ కార్యాలయంలో ఏవిఎమ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్టూన్లంటే అందరూ ఇష్టపడతారు కానీ కార్టూన్ కళలో నిష్ణాతులైన వారి సంఖ్య తెలుగులో తక్కువగా వుండటం బాధాకరమన్నారు. కార్టూన్ కళతో జీవించాలనుకుంటున్న వారికి ఆ రంగంలో పూర్తి అవకాశాలు లేకపోవటమే అందుకు కారణమన్నారు. పాఠకులు ఎంతో ఇష్టంగా ఆస్వాదించే కార్టూన్ కళ అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత సేవాసంస్థలతో పాటు ప్రభుత్వంపై కూడా వుందన్నారు. విద్యార్థి దశనుండే కార్టూన్ కళను నేర్పించేందుకు విజయవాడలో కార్టూనిస్టు నాగిశెట్టి ఆధ్వర్యంలో కార్టూనిస్టుల బందం పాఠశాలలకు వెళ్ళేందుకు ఒక కొత్త కార్యాచరణ రూపొందించారన్నారు. ఈ కార్టూన్ ఉద్యమంలో పాల్గొనేందుకు కార్టూనిస్టులు మురళీధర్, కళాసాగర్, డాక్టర్ రావెళ్ళ, పద్మ, పద్మదాస్ ముందుకొచ్చారన్నారు. కార్టూన్లపోటీ నిర్వాహకులు కలిమిశ్రీ మాట్లాడుతూ అత్యుత్తమ కార్టూన్కు 10 వేల రూపాయలు, ఉత్తమ కార్టూను 5 వేల రూపాయలు, 500 రూపాయల చొప్పున 10 మందికి ప్రత్యేక బహుమతులుంటాయన్నారు. కార్టూన్ల బహుమతుల్ని ఘంటా విజయకుమార్ తన అర్ధాంగి ఇందిరా జ్ఞాపకంగా సమర్పిస్తున్నారన్నారు కార్టూన్లు పంపేవారు malleteega@gmail.com మెయిల్‌కు ఫిబ్రవరి 5వ తేదీలోగా పంపాలని, పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్యానందం రాము, జర్నలిస్టు చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.



కార్టూన్ల పోటీ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

హోమ్ షాపింగ్‌తో ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: హోమ్ షాపింగ్‌తో అమెజాన్ డాట్ ఇన్‌పై ప్రత్యేక ఆఫర్లను ఈనెల 7, 8 తేదీలలో అందిస్తున్నట్లు అమెజాన్ ప్రతినిధి ఈశ్వర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. డంబెల్స్, స్కిప్పింగ్ రోప్, బ్లాంకెట్స్, ఓవెన్స్, కెటిల్స్, మస్కిటో నెట్స్, గృహ ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లను అందించనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ ఐటెమ్స్‌పై కూడా ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని తెలిపారు. ఉత్తేజభరితమైన తగ్గింపుతో అందిస్తున్నామని ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.